RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 28 మంగళవారం సంపుటి : 28 సంచిక : 130


2 లో

## శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించిన బిజెపి నాయకులు

### టంగుటూరి ప్రకాశం పంతులు మనవడు

# గోపాలకృష్ణ అస్తమయం



అగ్ని న్యూస్,ఒంగోలు: స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు మనవడు టంగుటూరి గోపాలకృష్ణ సోమవారం ఉదయం 5.10 గంటలకు తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో వారి కుమారుని ఇంట స్వర్గస్తులైనారు.స్వాతంత్ర్య సమరయోధులు, పూర్వ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంట జన్మించినా... గర్వమనేది లేక 1993 సం.లో కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా ఉద్యోగం లో చేరి, 2016 డిసెంబరు 31న స్వచ్ఛంధ ఉద్యోగవిరమణ చేశారు. వీరికి భార్య టంగుటూరి విజయలలిత, ఇద్దరు కుమారులు టంగుటూరి సాయిక్రాంత్, టంగుటూరి ప్రకాష్ లు. గోపాలకృష్ణ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, గణతంత్ర దినోత్సవ వేడుకలు, ప్రకాశం పంతులు జయంతి, వర్ధంతి కార్యక్రమాలలో పాల్గొంటూ తమ తాత పోరాట పటిమను గుర్తుచేస్తుండేవారు. సోషల్ మీడియాలో ఏక్టివ్‌గా ఉండే గోపాలకృష్ణ మృతికి పలువురు సంతాపం తెలియచేశారు. తమ మరణానికి ముందు ముఖపుస్తకంలో "మరణం తరువాత మైల ఎన్నిరోజులు ఉంటుందనే" పోస్ట్ చేయడం వారికి తమ పయనం ముందే తెలిసిందా అన్న భావనను కొందరు మిత్రులు వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని పాత్రికేయులు నెమ్మాని సీతా రామమూర్తి, యంవిఎస్ శాస్త్రి, రాధా రమణ గుప్తా జంధ్యం, పొన్నూరు వేంకట శ్రీనివాసులు, మైనంపాటి సాయి, యువి రత్నం, తోటి ఉద్యోగస్తులు తదితరులు గోపాలకృష్ణ మృతి సంతాప ప్రకటనలో తెలిపారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు

- కౌంటింగ్ ఏజెంట్లకు మూడు రోజుల ముందు శిక్షణ
- మీడియాతో సబ్ కలెక్టర్ రాహుల్ మీనా



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)
వచ్చే నెల 4న నిర్వహించే సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా తెలిపారు. సోమవారం ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ఒంగోలు లోని రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో మార్కాపురం నియోజకవర్గ ఓట్లు లెక్కిస్తారని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం 14 టేబుల్స్ ఏర్పాటు చేస్తారు అని, మొత్తం 19 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి అవుతుంది అని అన్నారు. కౌంటింగ్ ఏజెంట్లకు మూడు రోజుల ముందు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం లో శిక్షణ ఇస్తామని తెలిపారు.ఏజంట్లు కౌంటింగ్ హాలు లోకి సెల్ ఫోన్ తీసుకుని వెళ్ళకూడదు అని స్పష్టం చేశారు. కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు.



## తర్లుపాడు పై

# తర్జనభర్జనలు

## - మెజార్టీ పై ఎవరి ధీమా వారిదే




(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)
మార్కాపురం నియోజకవర్గంలోని తర్లుపాడు మండలం ఎవరి వైపు మొగ్గింది ? 15 పంచాయతీలు ఉన్న ఈ మండలంలో ఏ పార్టీకి మెజార్టీ ఓట్లు దక్కనున్నాయి? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న రెడ్డి సామాజిక వర్గం అలానే పార్టీ కోసం పనిచేసిందా, లేదా సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ కందుల నారాయణరెడ్డి కి జై కొట్టిందా? అలా జరిగితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏ స్థాయిలో ఇక్కడ నష్టపోనుంది? ఇది ప్రస్తుతం నియోజకవర్గంలో ఎక్కడ చూసినా హాట్ హాట్‌గా సాగుతున్న చర్చ. మార్కాపురం నియోజకవర్గంలో మార్కాపురం పట్టణంతోపాటు పొదిలి కొనకనమిట్ల, తర్లుపాడు,మార్కాపురం మండలాలు ఉన్నాయి. పొదిలి,కొనకనమిట్ల, మార్కాపురం మండలాల ఎన్నికల ఓటింగ్ సరళి పై కాస్త స్పష్టత ఉన్నప్పటికీ, తర్లుపాడు మండలం మాత్రం ఎటు మొగ్గిందనే విషయంపై తర్జనభర్జనలు సాగుతూనే ఉన్నాయి. రెడ్డి సామాజిక వర్గం వైఎస్సార్ సీపీకి కాకుండా టిడిపి వైపుకు మొగ్గితే అన్నా రాంబాబు ఎంత నష్టం మూట కట్టుకోవాల్సి వస్తుంది. మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందరు పార్టీకి ద్రోహం చేశారనే చర్చ కూడా సాగుతుంది. అయితేవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం అలాంటిదేం లేదు మేం పార్టీకి కట్టుబడి ఉన్నాం, పార్టీకి మెజార్టీ తేవడానికి పని చేశామంటూ స్పష్టంగాప్రకటిస్తున్నారు.మండలంలోని బుడ్డపల్లి,సీతానాగులవరం,తుమ్మలచెరువు,తాడివారిపల్లె,మీర్జపేట వంటి గ్రామాలు టీడీపీ కి మెజారిటీ ఇచ్చే అవకాశం ఉంది.తర్లుపాడు,గానుగపెంట,కలుజువ్వలపాడు, చెన్నారెడ్డి పల్లె, గొల్లపల్లి వంటి గ్రామాలు వైసిపికి మంచి మెజారిటీ తెచ్చే అవకాశం ఉంది. అయితే బుడ్డపల్లి,సీతానాగులవరం గ్రామాల్లో టీడీపీ భారీ మెజారిటీతో ఉంటుంది అని,

2 లో

## శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించిన బిజెపి నాయకులు



అగ్ని న్యూస్, శ్రీశైలం:సార్వత్రిక ఎన్నికలు ముగిసిన అనంతరం రాజకీయ నాయకులు దైవ క్షేత్రాలు సందర్శనలో బిజీబిజీగా గడుపుతున్నారు. బిజెపి సంబంధించిన నాయకులు పలువురు ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో మల్లన్నను దర్శించుకున్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ సతీసమేతంగాశ్రీశైలం విచ్చేసి శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. స్ఫూర్తి కేంద్ర సంఘటన కార్యదర్శి ఎస్ నాగేశ్వరరావు, మేనేజర్ వంశీకృష్ణలు ముఖ్యమంత్రి దంపతులకు సాదర స్వాగతం పలికారు. అలాగే బిజెపి ఎంపీగా పోటీ చేసిన సీఎం రమేష్ కుటుంబ సమేతంగా సోమవారం శ్రీశైలం మల్లన్న దర్శించుకున్నారు. అనంతరం ఆయన శివాజీ స్ఫూర్తి కేంద్రంలో శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వీరికి స్ఫూర్తి కేంద్ర ప్రతినిధులు సాధర స్వాగతం పలికి, స్ఫూర్తి కేంద్ర నిర్మాణము గురించి ,చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు.

## తర్లుపాడు పై తర్జనభర్జనలు

మొదటి పేజీ తరువాయి

ఆ స్థాయి లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి మెజారిటీ వచ్చే గ్రామాలు లేవు అని పరిశీలకులు భావిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో పోటాపోటీగా ఉన్నప్పటికీ,50 ఓట్ల తేడాతో ఉండవచ్చు అని భావిస్తున్నారు. దాదాపు 10 గ్రామాల్లో 50 చొప్పున మెజార్టీ వచ్చినా,ఆ 500 ఓట్లను బుడ్డపల్లి సరిచేస్తుంది అని భావిస్తున్నారు. మొత్తం మీద తర్లుపాడు మండలం మీద తెలుగు దేశం పార్టీ భారీ ఆశలు పెట్టుకుంది. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మాత్రం 500 ఓట్లు అయినా మెజారిటీ మాకే వస్తుంది అని ఆశలు పెట్టుకున్నారు. టీడీపీ మాత్రం 3వేల మెజార్టీ మాదే అని చెపుతుండడం గమనించాల్సిన విషయం.




## ఫలితాలు ఎలా ఉన్నా... ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలి



అగ్ని న్యూస్,కంభం: ఎన్నికల ఫలితాలు ఏ విధంగా ఉన్నా ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలని డి ఎస్ పి బాల సుందరరావు తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మార్కాపురం డీఎస్పీ బాలసుందర రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎస్ పి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కట్టుదిట్టంగా వ్యవహరిస్తున్నామని ఇప్పటికే గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ ఆదేశాలతో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టామని తెలిపారు. అలానే అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా కార్డెన్ సెర్చ్ లు నిర్వహిస్తున్నామని తెలిపారు.సోషల్ మీడియాపై నిఘా ఉంచామని రెచ్చగొట్టే వారిని ఉపేక్షించబోమని ఉద్దేశపూర్వకంగా ఎవరైనా అల్లర్లు చేసేందుకు ప్రయత్నిస్తే అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో కంభం సీఐ రామకోటయ్య, ఎస్సై పులి రాజేష్ పాల్గొన్నారు.

# మా బిల్లులు చెల్లించండి సార్..!

## వీడియోగ్రాఫర్లకు బిల్లుల చెల్లించాలని వినతి



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు నియోజకవర్గ 2024 అసెంబ్లీ ఎన్నికల విధుల్లో భాగంగా వీడియో చిత్రీకరించామని, మాకు ఇవ్వవలసిన బిల్లులు ఇవ్వడం లో జాప్యం చేస్తున్నారని వీడియో గ్రాఫర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం వారు తహశీల్దార్ కార్యాలయం లో ఉప తహశీల్దార్ మల్లయ్య కు వినతి పత్రం అందజేశారు. గత 56 రోజులు మేము కష్టపడి వీడియో చిత్రీకరణ నిర్వహించామని,దీనికి సంబంధించిన వేతనం మాకు చెల్లించమని కోరగా జాప్యం చేస్తున్నారనే తెలిపారు. మాకు రోజువారి వేతనం 2100 ఇస్తామని కలెక్టర్ ఆదేశాలు ఉన్నా కానీ ఇక్కడ ఆఫీసు వాళ్ళు మూడు షిఫ్ట్ ల ప్రకారం మీకు బిల్లు ఇస్తామని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు.రోజుకు 1000 రూపాయలు లాగా ఇస్తాం అంటున్నారు అని,మేము ఉద్యోగస్తులం కాదు మాకు ఈ వృత్తి మీదే జీవనాధారం గా ఉంచుకొని ఉన్నామని చెప్పారు.ఎన్నికల విధుల్లో మాకు ట్రావెలింగ్ ఖర్చులు, భోజన ఖర్చులు మా సొంత ఖర్చులు వెచ్చించి సీజన్ లో పెళ్లి ప్రోగ్రాములు కూడా వదులుకొని ఎలక్షన్ కార్యక్రమంలో పాల్గొని ఎక్కడ ఏ విఘాతాలు జరగకుండా చూసే పని ని మాకు అప్పగించారని,56 రోజులు మేము చేసిన పనికి వేతనం ఇవ్వమని కోరారు.ఎన్నికలు కూడా అయిపోయాయి,ఇప్పటికొనా మాకు తగిన న్యాయం చేసి, మాకు రావాల్సిన పైకము కలెక్టర్ ఆర్డర్ల ప్రకారం 2100, వీడియో గ్రాఫర్లకు రోజు వారి పని చేసిన వారికి 3000 రూపాయలు చొప్పున చెల్లించాలని డిప్యూటీ తహశీల్దార్ కి వినతి పత్రం సమర్పించామని తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పొదుపు సంఘాల మహిళలకు అందని డబ్బులు

### - అధికారుల నిర్లక్ష్యమా... సమన్వయ లోపమా?



అగ్ని న్యూస్, ఒంగోలు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని మహిళలకు గ్రూపు రుణాలు ఇచ్చి పావల వడ్డీ పథకం కింద గ్రూపులకు దాదాపు రెండు నెలలు క్రితం ప్రభుత్వం డబ్బులు జమ చేసినప్పటికీ తమ అకౌంట్లో డబ్బులు పడలేదని మహిళలు లబోదిబోమంటున్నారు. దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమా అధికారుల లోపమా అర్థం కావట్లేదని, ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని తమ తమ అకౌంట్లో డబ్బులు జమ చేయాలని ప్రజలు, మహిళలు విన్నవించు కుంటున్నారు. మరి మహిళల అకౌంట్లలో డబ్బులు ఎప్పుడు జమ అవుతాయో వేచి చూడాల్సిందే???

## నేడు ఎన్టీఆర్ జయంతి

### - టీడీపీ అభిమానులు పాల్గనాలి అని దామచర్ల పిలుపు




అగ్ని న్యూస్,ఒంగోలు: ఆంధ్రుల ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు నేడు ఘనంగా నిర్వహించనున్నారు. నియోజకవర్గ ఏమ్మెల్యే కూటమి అభ్యర్ధి దామచర్ల జనార్దన్ ఆదేశాల మేరకు నేటి ఉదయం 10.30 గంటలకు గుంటూరు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జయంతి కార్యక్రమం జరుగుతుందని ఒంగోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు, తెదేపా నాయకులు అందరూ పాల్గొని అన్న నందమూరి తారక రామారావు జయంతి కార్యక్రమంను విజయవంతం చేయాలని, అందరు పసుపు వస్త్రాలు ధరించి రావాలని వారు తెలిపారు.

## హనుమాన్ శోభాయాత్రలో పాల్గొనండి

### - ముఠా వర్కర్స్ కి ఆహ్వానం పలికిన కమిటీ సభ్యులు




అగ్ని న్యూస్,మార్కాపురం: హనుమత్ జయంతిని పురస్కరించుకొని వచ్చే నెల 1వ తేదీన నిర్వహించనున్న శోభాయాత్ర కు అందరూ హాజరై జయప్రదం చేయాలని శోభాయాత్ర కమిటీ ప్రతినిధులు శిరసనగండ్ల శ్రీనివాసులు,గుంటక సుబ్బారెడ్డి, ఇమ్మడిశెట్టి వీరారావు లు కోరారు. సోమవారం మార్కాపురం పెద్ద ముఠా వర్కర్స్ ను కలిసి ఆహ్వాన పత్రిక అందచేశారు. జూన్ 1 వ తేదీన తర్లుపాడు రోడ్ లోని ఆంజనేయ స్వామి ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా పాత బస్టాండ్, నాయుడు వీధి,రథం బజార్, అమ్మవారి శాల వీధి మీదుగా చెన్నకేశవ స్వామి ఆలయం వరకు యాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## మాచర్లలో ఆగని హింసాకాండ



### మహిళ పై వైసీపీ గూండా దాడి..!

అగ్ని న్యూస్,మాచర్ల: పట్టణం లోని 22 వ వార్డులో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్బలంతో వైసీపీ గూండా ఉప్పుతోళ్ళ వెంకటేష్ రెచ్చిపోయాడు. లీలావతి అనే మహిళపై కత్తితో అత్యంత పాశవికంగా దాడి చేసి.., హత్యాయత్నానికి వడికట్టాడు. ఈ ఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఎన్నికలు ముగిసిన నాటి నుంచి వీధుల్లో కత్తితో వీరంగం సృష్టిస్తూ.. మా అన్న పిన్నెల్లి జోలికొస్తే కత్తితో పొడుస్తా.. టీడీపీ నాయకులు వార్డులో కనిపిస్తే చంపేస్తాఅంటూ బూతులు తిట్టుకుంటూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. తురక కిషోర్ కు ప్రధాన అనుచరుడిగా.., దాదాపు 10 కేసులకు పైగా ఉన్న వెంకటేష్ పై పోలీసులు ఇంకా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. మే13 పోలింగ్ రోజు పిడబ్ల్యుడి కాలనీ.., పాలువాయి గేటు, ఆ మరుసటి రోజు కారంపూడిలో వైసీపీ గూండాలు సృష్టించిన అల్లర్లు.., దాడుల్లో వెంకటేష్ కీలక పాత్ర పోషించాడు. ఇటువంటి రౌడీల పట్ల పోలీసులు ఎందుకింత ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కేసు నమోదు చేసి.., వెంకటేష్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## దేశవాళీ తుపాకితో వేటకు వెళ్లిన

# ఇద్దరు అరెస్ట్



అగ్ని న్యూస్,మదనపల్లి : దేశవాళీ తుపాకీతో వేటకు వెళ్లిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు అన్నమయ్య జిల్లా మదనపల్లె రూరల్ సర్కిల్ సీఐ సద్గురుడు, నిమ్మనపల్లె ఎస్సై లోకేష్ రెడ్డి తెలిపారు. సోమవారం నిమ్మనపల్లె మండలంలోని నాగులయ్యగారిపల్లెకు చెందిన సేకోళ్ళ గిరి (23), గూడుపల్లెకు చెందిన గరివి వెంకటేష్ (25)లు గ్రామానికి సమీపంలోని రైతు బసప్ప వరి పొలాల వద్ద వేటాడు తుండగా దేశవాళి తుపాకీ స్వాధీనం చేసుకుని, ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన నిందితులను పోలీస్ స్టేషన్ కు తరలించి, వారిపై ఆమ్స్ యాక్ట్ కింద కేసు నమోదుచేసి అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.





## పిఠాపురం లో స్టిక్కర్ల వార్

అగ్ని న్యూస్,పిఠాపురం: పిఠాపురంలో స్టిక్కర్ల వార్ కాకరేపుతోంది.స్థానికంగా కొంత మంది జనసేనకు చెందిన వారు తమ బైక్లు, కార్లు, ఆటోలపై 'మా ఎమ్మెల్యే పవన్' అంటూ రాయించుకుంటున్నారు. అటు వైకాపా అభిమానులు మాత్రం 'డిప్యూటీ సి ఎం వంగా గీత' అంటూ స్టిక్కర్లు వేసుకుంటున్నారు. ఎన్నికల ఫలితాలకు ముందే ఇరు పార్టీల నుంచి అభిమానం పీక్ కి చేరడంతో మరోసారి పిఠాపురం వార్తల్లో నిలిచినట్లయింది.ఎవరి నమ్మకంతో వాళ్లు స్టిక్కర్లు వేసుకొని హడావిడి చేస్తున్నారు...

# కనుమరుగవుతున్న కొండలు



### - కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్న అక్రమార్కులు

అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలో క్రమంగా కొండలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అక్రమార్కులు మండలంలోని పలు ప్రాంతాలలో యథేచ్ఛగా కొండలు తవ్వి మట్టిని అమ్ముకుని యథేచ్ఛగా కోట్ల రూపాయలు గడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాలలోని కొండలు ప్రస్తుతం సగానికి పైగా కనుమరుగు అతున్నాయని స్థానికులు తమ వాదనను వినిపిస్తున్నారు.ప్రతిరోజూ వందల ట్రాక్టర్ల మట్టి ఇక్కడి నుంచి తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ట్రాక్టర్ మట్టి 1000 నుండి 1500 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. 10 సంవత్సరాల నుండి గిద్దలూరులో ఏకఛత్రాధిపత్యం గా ఏలుతూ అక్రమార్కులు కోట్ల రూపాయలు గడిస్తున్నారు. ఈ అక్రమార్కుల వలన ఇప్పటికే పలు ప్రాంతాలలో తమ పంట పొలాలు, రోడ్లు నాశనమవుతున్నాయని మండల వాసులు వాపోతున్నారు.అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

### మట్టి తవ్వకాలపై టీం లు ఏర్పాటు

గిద్దలూరు ప్రాంతం లో అక్రమంగా మట్టి తవ్వకాలపై అగ్ని యాప్ లో వచ్చిన కథనం రెవెన్యూ అధికారుల్లో చలనం కలిగించింది. సోమవారం తహసీల్దార్ సిద్దార్థ్, ఆయా ప్రాంతాల్లో మట్టి అక్రమ తవ్వకాల పై నిఘా ఉంచాలని, విఆర్ఓ లతో ప్రత్యేక టీం లు ఏర్పాటు చేశారు.





## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్ దినేష్ కుమార్

అగ్ని న్యూస్, ఒంగోలు: ఓట్ల లెక్కింపునకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఈ నెల 30వ తేదీ లోపు పూర్తిచేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన ఒంగోలు శివారులోని రైస్ ఇంజనీరింగ్ కాలేజీని సందర్శించారు. ఈ ప్రాంగణంలో ఈ.వి.ఎం.లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను, ఓట్ల లెక్కింపు కోసం చేస్తున్న కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు కోసం టేబుల్స్, బ్యారీకేడ్లు, కౌంటింగ్ కేంద్రాల వివరాలను తెలిపేలా బ్యానర్ల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 30వ తేదీలోపు కౌంటింగ్ కోసం ఏర్పాట్లన్నీ పూర్తి చేస్తే జూన్ రెండో తేదీన ఈ ప్రాంగణంలోనే కౌంటింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ దృష్ట్యా కౌంటింగ్ కేంద్రాల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట డిఆర్ఓ . ఆర్. శ్రీలత, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ ఏ.ఆర్.ఓ. ఝాన్సీలక్ష్మి, మార్కాపురం నియోజకవర్గ ఆర్.ఓ. రాహుల్ మీనా, దర్శి ఆర్.ఓ.లోకేశ్వరరావు,హో గిద్దలూరు ఆర్.ఓ.నాగజ్యోతి, ఒంగోలు ఆర్.ఓ. జి.వి.సుబ్బారెడ్డి, బ్యారికేడ్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఆర్.అండ్.బి. ఎస్.ఈ. దేవానందం,హో సర్వే శాఖ సహాయ సంచాలకులు కిషోర్, ఇతర అధికారులు ఉన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


... Enter to Learn – Leave to Serve ...
ANDHRA KESARI VIDYA KENDRAM
AKVK
క్రమ-శిక్షణాయుతమైన విద్యకు ఖచ్చితమైన భరోసా...
Junior, Degree & P.G. College
PRIVATE COLLEGE
Anjaiah Road, Ongole, Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187
833104 1188
ADMISSIONS OPEN
2024-2025
INTERMEDIATE
M.P.C C.E.C
Bi.P.C H.E.C
M.E.C M.L.T
DEGREE COURSES
B.Sc B.C.A
B.Com B.A
PG COURSES
M.Sc
M.Com


జై శ్రీరామ్
శ్రీరస్తు
శుభమస్తు
అవిఘ్నమస్తు
హనుమాన్ జయంతి సందర్భముగా
20 అడుగుల భారీ
హనుమాన్ విగ్రహంతో
అంగరంగ వైభవంగా...
స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సర
వైశాఖ బహుళ దశమి శనివారం
హనుమాన్ శోభాయాత్ర
ది. 01-06-2024
శనివారం సా॥ 4 గం॥లకు
మార్కాపురం పట్టణంలో
తర్లుపాడు రోడ్ నందు గల
ఆంజనేయస్వామి దేవాలయం
నుండి శోభాయాత్ర ప్రారంభమగును.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)